TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

సంపుటి : 01 సంచిక : 301 | మంగళవారం జూలై 08 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

## ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

»వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం

»వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. 2లో..



## క్రీడాపోటీల నిర్వహణకు అవకాశమివ్వండి..
## కేంద్రమంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి



2లో..

## పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

»మరో 8మంది ఆచూకీ లేక బంధువుల ఆందోళన

»అవశేషాలను జల్లెడపట్టి డిఎన్ఎ టెస్టుకు పంపిని అధికారులు

»నేడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందం పర్యటన



పాశమైలారం సిగాచి పరిశ్రమలో పేలుడు దుర్ఘటన జరిగి ఎనిమిది రోజులు దాటినా ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు 42 మంది మృత్యువాత పడ్డారు. ఇంకా ఎనిమిది మంది ఆచూకీ లభించాల్సి ఉంది. ఐలా భవన్ వద్ద ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలు పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో 18 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో 143 మంది ఉండగా 61 మంది ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. మొత్తం 14 మంది కార్మికులు ఆస్పత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటికే 70కి పైగా మానవ అవశేషాలను డీఎన్ఏ రిపోర్టు కోసం అధికారులు ల్యాబ్‌కు పంపించారు. 2లో..

## తెలంగాణ గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టులో ముగిసిన వాదనలు..తీర్పు రిజర్వ్



హైదరాబాద్: తెలంగాణ గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. సుదీర్ఘ వాదనల అనంతరం న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మెయిన్స్ పత్రాలు పునఃమూల్యాంకనం చేయాలని పిటిషనర్లు కోరారు. లేదంటే మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు గతంలో గ్రూప్-1 నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వరరావు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపికైన కొందరు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు.

## కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి



2లో..

## కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య నీళ్ల పంచాది..

# బనకచర్ల VS కాళేశ్వరం



»కాళేశ్వరం నీళ్లు ఇడువాలన్న బీఆర్ఎస్

»కన్నెపల్లికి కదనయాత్ర చేస్తామన్న హరీశ్

»రేపు సీడబ్ల్యూసీ నివేదిక బయటపెడ్తానన్న ఉత్తమ్

»ప్రజాభవన్ వేదికగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్

»బనకచర్లకు కేసీఆర్ ప్రభుత్వమే ఓకే చెప్పిందన్న మంత్రి పొంగులేటి

»నీళ్ల చుట్టూ తిరుగుతున్న రాజకీయాలు

హైదరాబాద్: రాష్ట్ర రాజకీయాలు నీళ్ల చుట్టూ తిరుగుతున్నాయి. కృష్ణా, గోదావరి నీళ్ల పంచాది నడుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను కలువనున్నారు. ఇందుకోసం అపాయింట్ మెంట్ సైతం తీసుకున్నారు. బనకచర్లకు కేసీఆర్ ప్రభుత్వమే ఓకే చెప్పిందంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన ప్రకటన చేశారు.

గత ప్రభుత్వం పక్క రాష్ట్రంతో లాలూచీపడి కృష్ణ పరివాహక ప్రాంత రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని వ్యాఖ్యనించారు. ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోబోమని, తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ పార్టీ కన్నెపల్లి పంపులు స్టార్ట్ చేయాలని డిమాండ్ చేస్తోంది. మేడిగడ్డతో సంబంధం లేకుండా కన్నెపల్లి పంప్ హౌస్ లను ఆన్ చేస్తే రెండు టీఎంసీలు వాడుకునేందుకు వీలుంటుందని చెబుతోంది. వారం రోజుల్లో ప్రభుత్వం కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయకపోతే మేమే కన్నెపల్లి వెళ్లి మోటార్లు ఆన్ చేస్తాం. 2లో..

## ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు.. పరిపాలన కుంటుపడింది:



హైదరాబాద్: ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని, పరిపాలన కుంటుపడిందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం తీరును విమర్శించారు. పంచాయతీ ఎన్నికలు వచ్చాయని రైతుబంధు వేస్తున్నారని చెప్పారు. రైతుబంధును నాట్లు.. నాట్లకు మధ్య కేసీఆర్ ఇస్తే.. రేవంత్‌రెడ్డి ఓట్లు ఓట్లకు మధ్య ఇస్తున్నారని మండిపడ్డారు. గ్రామాల్లో ఎరువులు, యూరియా లభించట్లేదన్నారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి అమలు చేయట్లేదని విమర్శలు గుప్పించారు.

## వాళ్ల వద్ద అన్ని అస్త్రాలు అయిపోయాయి: ఆది శ్రీనివాస్



2లో..

# సంపాదకీయం

## ఎవరి సొమ్ము.. ఎవరి సోకు? ఇన్‌ఫ్రా షాకు!

ఎప్పుడు ఏ మీడియా చూసినా భారీ పథకాల ప్రారంభం, శంకుస్థాపన, అధ్యయనం, చర్చలు, ప్రతినిధి బృందాల సందర్శనల హైప్ లేకుండా ఒక్క రోజుండదు. వివిధ రాష్ట్రాలలో ఏదో ఒకచోట ఏ రోజైనా ఇదే హడావుడి. సువిశాల దేశం గనక ఇలా జరగడం సహజమే. అయితే ఇందులో ఏవి, ఏ తేదీన, ఎలా ప్రారంభమైనాయి? ఎన్ని రకాలుగా ముగిశాయి? ఎన్ని సమస్యలు ఎదుర్కొన్నాయి? ఎవరికి ఏ మేరకు ఉపయోగ పడుతున్నాయి? వంటి ఫాలో అప్ (కొనసాగింపు కథ)కు మాత్రం ఎలాంటి హంగామా వుండదు. హైప్‌లో గత, ప్రస్తుత ప్రభుత్వాల నేతలు పోటీ పడుతుంటారు. పోటాపోటీ పిపిటి లు (పవర్‌పాయింట్ ప్రెజంటేషన్లు) సమర్పిస్తారు. పిపిపి అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్. నిర్మాణాలకు, ఒప్పందాలకు సంబంధించింది. వీటిపై కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రపంచ బ్యాంకు వరకూ విస్తారమైన ప్రతిపాదనలు ఇంకా చెప్పాలంటే ఆఫర్లు అందుబాటులో వున్నాయి. ఎ.పి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మౌలిక చట్రంతో నిమిత్తం లేకుండా తను ఇప్పించే దానధర్మాలకు నాలుగో పి జోడించి మరీ తనదైన పి 4 హడావుడి సాగిస్తున్నారు. ఆ దానమూ దాంతో ముడిపడిన ధర్మమూ మరో కథ. స్కూళ్లలో బల్లలూ బెంచీలు, ఆస్పత్రులలో పడకలూ ఆఖరుకు టాయిలెట్లకు కూడా సొమ్ములు లేవనే పాలకులు వేల లక్షల కోట్ల విలువైన ఈ పథకాలను అవలీలగా ప్రకటించేయడం, ప్రచారార్భాటం చేయడం ఎలా జరుగుతుంది? బిల్లులు చెల్లించలేదని, బకాయిలు పేరుకుపోయాయనీ మోయలేని భారం మీద పడిందని సణుక్కుంటూ కథనాలు ఇస్తూనే భారీ ఇన్వెస్టర్లు, కంపెనీలు వీటి కోసం ఎందుకు పోటీ పడుతుంటాయి? మరొకరికి వస్తే లేక ప్రభుత్వాలు మారితే వ్యతిరేక లీకులు ఎందుకు ఇస్తుంటారు? ఇన్ని వేల కోట్ల భారం నిజంగా తట్టుకుంటారా?

### ఎన్నెన్ని ఉపద్రవాలు? అపశ్రుతులు?

ఈ ప్రశ్నలు అడగ్గానే కొందరికి కోపమొస్తుంది. అభివృద్ధిని చూడలేని వారంటూ ఆగ్రహంతో రెచ్చిపోతారు. కాలం చెల్లిన సిద్ధాంతాలంటారు. తమ ఇమేజిని చూసి విశ్వ కుబేరులు వరుస కట్టి వచ్చేస్తున్నారని విపరీత ప్రచారాలతో ఉక్కిరిబిక్కిరైపోతారు. కానీ తేడాలు వస్తే మాత్రం ప్రత్యర్థులు కారణమంటారు. ఇటీవలి కాలంలో మచ్చుకు కొన్ని ఉదాహరణలు కేంద్రం బాధ్యతగా నిర్మించవలసిన పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్, కాఫర్ డ్యాం దెబ్బతిన్నాయి. మేడిగడ్డ డ్యాం పిల్లర్లు కుంగిపోయాయి. శ్రీశైలం ఎడమ కాలువ సొరంగ నిర్మాణంలో ప్రమాదం జరిగి పలువురు ప్రాణాలు కోల్పోగా సహాయ చర్యలు కూడా ఆలస్యమైనాయి. ఢిల్లీ, జబల్పూర్, గౌహతి, పోర్టు బ్లెయిర్ (అండమాన్) ఎయిర్‌పోర్టులు రకరకాలుగా దెబ్బతిని ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. 2022 జులై 22న ప్రధాని మోడీ ప్రారంభించిన బుందేల్‌ఖండ్ హైవే కొద్ది రోజుల్లోనే దెబ్బతిన్నది. 2022 అక్టోబరులో ఆయన ప్రారంభించిన పూర్వాంచల్ సోనాపూర్ హైవే లో 18 అడుగుల లోతు గుంట పడింది. రూ.920 కోట్లతో నిర్మించిన ప్రగతి మైదాన్ స్పోర్ట్స్ మైదానం సొరంగం కూలిపోయింది. బీహార్‌లో గత ఏడాది జులై నాటికి 13 బ్రిడ్జిలు కూలిపోయాయి. గుజరాత్‌లోనూ అయిదు బ్రిడ్జిలు కూలాయి. గుజరాత్‌లోనే రాజ్‌కోట్ టిఆర్‌పి ప్లే జోన్‌లో ఘోరమైన అగ్ని ప్రమాదం భారీ ప్రాణ నష్టానికి కారణమవగా లైసెన్సు కూడా లేకుండా అలాంటివి 18 నడుస్తున్నాయని తేలింది. ఇక హైటెక్ రైల్వేల గురించి, సదుపాయాల గురించి ఎంతగానో చెప్పుకుంటున్నా 2019-24 మధ్యలో ఏడాదికి సగటున 44 రైల్వే ప్రమాదాలు జరిగి ఎందరో ప్రాణాలు కోల్పోవడానికి దారితీశాయి. టూరిజం, వాట్సప్ గవర్నెన్స్, జిపిఎస్ ట్యాగింగ్ వంటి ఎన్నో గొప్పల మధ్య వరుసగా కుంభమేళా నుంచి బెంగళూరు క్రికెట్ కప్ వేడుకలు, తిరుపతి సందర్శనలు ఇలా అనేక చోట్ల తొక్కిసలాటలను కూడా నివారించలేక క్రౌడ్ మేనేజిమెంటు వ్యవస్థలు ఘోరంగా విఫలమైనాయి. ఇందులో ఏవీ కావాలని అల్లిన కథలో లేక రాజకీయ వ్యతిరేకతతో చెబుతున్నవో కాదు. కళ్ల ముందు ఇటీవల చూసినవే. ఎల్‌జి పాలిమర్స్ అనకాపల్లి ఫార్మా నుంచి మొన్న హైదరాబాద్ సిగాచీ కెమికల్స్ వరకూ వందల ప్రాణాలు బలైన ప్రమాదాలను ఇక్కడ చెప్పడం లేదు. మనం తరచూ వింటుంటాము. బ్రిటిష్ వారు వేసిన బ్రిడ్జిలు, నిజాం కట్టిన ఆనకట్టలూ కాకతీయుల నాటి చెరువులూ రెడ్డి రాజుల నాటి కట్టడాలూ అలాగే వుంటే ఆధునిక

# ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని



చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

## కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య నీళ్ల పంచాది..

# బనకచర్ల vs కాళేశ్వరం

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి వెళ్తామని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. దీనికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటరే ఇచ్చారు. కాళేశ్వరం పై నేషనల్ డ్యాం సెక్యూరిటీ అథారిటీ ఏం రిపోర్ట్ ఇచ్చింది..? అందులో ఏముందో చెప్పేందుకు ఏకంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కే రెడీ అయ్యారు. ప్రస్తుత కాళేశ్వరం పరిస్థితిని చూపించేందుకూ సిద్ధమయ్యారు. కృష్ణ జలాల దోపిడీకి అవకాశం ఇచ్చిందెవరు..? ఎవరు.. ఎప్పుడు సంతకం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించిందెవరు..? అన్నది తేల్చేస్తానంటున్నారు. దీంతో రాష్ట్రంలో వాటర్ హీట్ కొనసాగుతోంది.

## కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. పదేళ్లలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?"అని అన్నారు.

అంతకుముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు.

## వాళ్ల వద్ద అన్ని అస్త్రాలు అయిపోయాయి: ఆది శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన దెబ్బకు భారత రాష్ట్ర సమితి తెలంగాణ సెంటిమెంట్ అస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే తెలంగాణను విమర్శించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో బిహార్ తరహా సంస్కృతిని తీసుకువస్తున్నారని ఆక్షేపించారు. భారత రాష్ట్ర సమితి నేతల ఆటలు సాగవన్నారు. భారత రాష్ట్ర సమితి వద్ద ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయని అందుకే తెలంగాణ సెంటిమెంట్‌ను ముందుకు తెచ్చారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో చర్చకు రమ్మని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేస్తే కేటీఆర్ పారిపోయారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

మొదటిపేజీ తరువాయి

కాగా.. సిగాచి పరిశ్రమను సందర్శించిన హైలెవల్ కమిటీ- ప్రభుత్వానికి ఓ నివేదికను సమర్పించింది. ఈ కమిటీ సభ్యులు గత శుక్రవారం ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన సమయం, కార్మికులు ఎంత మంది ఉన్నారు, పేలుడు జరగడానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అలాగే పరిశ్రమలో భద్రతా ప్రమాణాలపై కంపెనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరకు సేఫ్టీ రూల్స్ పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు- ప్రాథమికంగా నిర్ధారించిన కమిటీ సభ్యులు ఆ మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేసింది.పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఆచూకీ లభించని కార్మికులు ఏమయ్యారో తెలియని పరిస్థితి. రెస్క్యూ బృందాలు కర్మాగారంలో భవనాల శిథిలాల తొలగింపు వేగవంతం చేసినా ఫలితం దక్కడం లేదు. దీంతో తమ వారి కోసం కార్మికుల కుటుంబసభ్యుల రోదనలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికుల ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రమాదం జరిగి 8 రోజులవుతున్నా.. రాహుల్, రవి, వెంకటేశ్, ఇర్ఫాన్, విజయ్, అఖిలేశ్, జస్టిన్, శివాజీల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో ఐలా సెంటర్ వద్ద తమ వారి కోసం కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. చివరి చూపైనా దక్కుతుందేమోనని ఆశతో వారు రోజు ఇక్కడికి వస్తున్నారు. గల్లంతైన ఎనిమిది మంది విషయంలో డీఎన్ఏ రిపోర్టులు కీలకంగా మారనున్నాయి. 70కి పైగా నమూనాలను డీఎన్ఏ రిపోర్టుల కోసం అధికారులు పంపారు. మరోవైపు మంగళవారం పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం రానుంది. ఘటనా స్థలాన్ని ఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎన్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

## క్రీడాపోటీల నిర్వహణకు అవకాశమివ్వండి.. కేంద్రమంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. "ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి. జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలి"అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

మంగళవారం కూడా సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలోనే ఉండనున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ కానున్నారు. రక్షణ శాఖ భూముల బదలాయింపు, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే విషయంలో జరుగుతోన్న జాప్యంపై ఆయనతో చర్చించనున్నారు. అనంతరం ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై ఈ ఏడాది కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎరువుల సరఫరా అంశంపై మాట్లాడనున్నారు. ఆ తర్వాత రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడం, కొత్త ప్రాజెక్టులు, ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి అంశాలపై చర్చించనున్నారు.

## బిజెపి,కాంగ్రెస్ పార్టీలు పెట్టుబడిదారుల ప్రయోజనాల కొరకు కార్మిక ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారు

### - సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు ఆరోపణ

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 07 :

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని పెట్టుబడిదారులను ప్రపంచ కుబేరులుగా మార్చటానికి మాత్రమే కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్లుగా చేసిందని. దానికి అనుగుణంగానే





ఇప్పటికే బీజేపీ ఉన్న రాష్ట్రాలలో 12 గంటల పనిని అమలు జరపటానికి పూనుకున్నదని.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా పెట్టుబడిదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తాను పరిపాలించే కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో కూడా కార్మికుల పనిగంటలను పెంచుతూ నిర్ణయం చేసిందని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను ఇచ్చి 12 గంటల వరకు పని చేయించుకోవచ్చని నిర్ణయించటం అంటే కార్మికుల ఆరోగ్యాలు,కుటుంబాల బాగోగులు ఫణంగా పెట్టి యజమానులకు బానిసలుగా మార్చటమే అవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు ఈరోజు కార్పొరేషన్ పరిధిలోని వివిధ జోన్లలో మున్సిపల్ కార్మికులతో చర్చించటం జరిగింది.ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున కార్మిక వర్గం సమ్మెకు స న్నద్ధం అవుతున్న తరుణంలో మూలిగే నక్కపై రోకలి పోటు లాగా రాష్ట్ర ప్రభుత్వం 10 పనిని చేయించుకోవచ్చు అని అవసరమైతే 12 గంటలు కూడా పనిచేసుకోవటానికి వీలు కల్పిస్తూ జీవో ను విడుదల చేయటం ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడుదారుల ప్రయోజనాలు తప్ప కార్మికుల సంక్షేమం పట్టకుండా ఉన్నదని దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం జూలై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు భూపతి, రవి, కిషన్, సహదేవ్, అమూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజ్ రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి

### - టీజీవీపీ నగర అధ్యక్షులు అఖిల్

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 07 :

ఫీజ్ రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి టీజీవీపీ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ.గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో 7500వేల కోట్ల ఫీ రియంబస్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి,గత ప్రభుత్వం విద్యార్థుల పట్ల చిన్నచూపు చూసింది ,కొత్తగ ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల తో పిట్టల దొర వేషాలు వేస్తుంది ,కాంగ్రెస్ పార్టీ ఆనాటి సీఎం వై ఎస్ రాజశేఖర్ చేపట్టిన ఫీ



రింబస్మెంట్ స్కాలర్షిప్ పథకాని కొనసాగించ లేక పోతున్నారు ,

అకాడమిక్స్ కంప్లీట్ అయిన విద్యార్థులు కాలేజ్ కి ఫీ కట్టలేక అప్పులు చేస్తున్నారు చేసి లేదా పేద విద్యార్థులు..చదువు పై ఆశలు వదులుకుంటున్నారు అన్నారు

మధ్య తరగతి విద్యార్థుల తలిదండ్రులు అప్పులు చేసి పుస్త మట్టెలు అమ్మి విద్యార్థుల ఫీలు కట్టే పరిస్థి ఏర్పడింది అన్నారు పేద విద్యార్థులు ఆర్థికంగా లేక చదువులు మని కూలీ పనులు చేసుకుంటున్న దౌర్భాగ్య స్థితి ఈ రాష్ట్రం లో ఉంది అని మండి పడ్డారు విద్యార్థుల అక్కులని హరిస్తున్నారు , ప్రపంచ అందాల పోటీలకు 200 కోట్లు రూపాయలు ప్రజా ధనాన్ని గంగపాలు చేశారు ,ఉచిత పథకాల పేరిట రాష్ట్ర నిధులని దుర్వినియోగం చేస్తున్నారు

తమ పార్టీకి చెందిన కాంట్రాక్టర్ల , కాంటరాక్టర్ల గా ఉండి ఎమ్మల్యేగా మంత్రులుగా ఉన్న వారి బిల్లులు కోట్ల రూపాయలు ఉన్న వెంటనే విడుదల చేస్తుంది, కానీ ఇదే పథకానికి ఆసరా గా చేసుకొని చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల ఫీజులు కట్టడం లో మాత్రం మొండి చెయ్యి చూపిస్తుంది అన్నారు ' విద్యార్థులకు విద్యా హక్కు నుండి మరలించే ఆర్థిక సమస్యలను తొలగించడమే ప్రభుత్వ బాధ్యత" అని పేర్కొన్నారు.తక్షణమే బకాయిలను విడుదల చేయాలి లేని పక్షం లో కాంగ్రెస్ మంత్రులను, సీఎం ని ఎక్కడికి అక్కడ అడ్డుకుంటాం అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిద్దు,మహేష్ సుజిత్ తదితరులు పాల్గొన్నరు

# ప్రమాదంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ను పక్కకు తొలగించండి

**- ప్రజావాణిలో కోలా రవీందర్ ముదిరాజ్ వినతి పత్రం**





**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జులై 07 :**
కుత్బుల్లాపూర్ సూరారం ఎక్స్ రోడ్లో ఉన్నటువంటి ట్రాన్స్ఫారం చాలా ప్రమాదకరంగా మారిందని రాకపోకలు భారీ వాహనాలు కాలనీలకు వెళ్ళేటప్పుడు దానికి తలిగే ప్రమాదం ఉందని ఒకసారి తగిలినట్టుగా తెలుస్తుందని ఇది తగిలితే పెద్ద ప్రమాదం సంభవించొచ్చని ఆర్టీసీ బస్సు గానీ స్కూల్ బస్సులు తిరిగే చోటు పిల్లలకు పెద్ద ప్రమాదం సభవించేలా ఉంది కాబట్టి ఈ విషయాన్నీ ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని ఇకనైనా దాన్ని తొలగించే ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్క మిషనర్ స్థానిక సర్కిల్ కమిషనర్లకు కూడా వినతి పత్రం అందచేశారు ప్రకృతి ప్రేమికుడు కోలా రవీందర్ జోనల్ మిషనర్ మాటల్లుడుతు త్వరలో తొలగితమము అన్నారు
జంట సర్కిలలో బహుళ అంతస్తులు నిర్మించి తమ ఇష్టనుసారంగా స్థలం కేటాయించుకొని సొంతంగా ట్రాన్స్ఫారాలు పెట్టిస్తున్నారు ఎవ్వరి మాట విడవకుండా రోడ్లపై ఏర్పాటు చేయడం చాలా ప్రమాదకరమని చెప్పిన ప్రజల గోస విన్నవించుకోవడం లేదు బిలిడర్లు భవిష్యత్తులో ఏదైనా పైప్ లైన్ తీయాలంటె రోడ్లు పగలగొట్టవలసి వస్తుందని ఇకనైనా ట్రాన్స్ఫారం వేసేటప్పుడు మున్సిపల్ యొక్క అనుమతి లేనిది రోడ్లపైన ట్రాన్స్ఫర్ వెయకుండా జిహెచ్ఎంసి అధికారులు ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ కు నోటీసులు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది జోనల్ పరిధిలో నాణ్యతలేని ప్లాస్టిక్లు నివారించాలని మరియు ప్లాస్టిక్తో చేసిన ఇస్తరాకులను కూడా మార్కెట్లో రాకుండా చూడాలని తయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ దేవస్థానాల వద్ద ప్లాస్టిక్ కవర్లు ఇవ్వకుండా వారికి పండుగ సందర్భంగా చెక్కులు ఇస్తున్న సందర్భంగా ప్రతి కమిటీ సభ్యునికి వివరంగా తెలియజేయాలని జోనల్ కమిషనర్కు వినతి పత్రం అందచేస్తూ ఈ వివరాలు తెలిపారు ప్రకృతి ప్రేమికుడు కోలా రవీందర్.

# మహిళా పోలీసు సిబ్బందికి నూతన మెలకువలతో కూడిన శిక్షణ

**- మహిళా పోలీస్ సిబ్బందికి స్కిల్స్ డెవలప్మెంట్**
**- కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 07 :**
మహిళా పోలీస్ సిబ్బంది తమపై తాము ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. మహిళా పోలీసు సిబ్బందికి నూతన మెలకువలతో కూడినశిక్షణ వినూత్న కార్యక్రమాన్నిసోమవారం ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రస్తుత సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, ధర్నాలు,రాస్తారోకోలు,నిరసన కార్యక్రమాలు,భవిష్యత్తులో వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మహిళా సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నేర్చుకోవడానికి వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి మహిళా సిబ్బంది తప్పకుండా డ్రైవింగ్, స్విమ్మింగ్ నేర్చుకోవడం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అన్ని రకాల మెలకువలను నేర్చుకొని తర్ఫీదు పొందే విధంగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ శిక్షణను ప్రతి మహిళా సిబ్బంది సద్వినియోగంచేసుకోవాలన్నారు.ఈ శిక్షణ వారంరోజులపాటుఉంటుందని కొత్త రకాల పద్ధతులను తెలుసుకోవాలని సూచించారు. ఈ శిక్షణను ప్రభుత్వ స్కూళ్లలో పి.ఈ. టిలు, పీడీ లుగా ఉన్న రెజ్లింగ్, జూడో లలో జాతీయ పతకాలు తీసుకున్న టీచర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీ (ఏఆర్ రామ చంద్రరావు,నిజామాబాద్ ఏసిపి రాజావెంకట్ రెడ్డి,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్,శేఖర్ బాబు, ప్రభుత్వ స్కూళ్లకు చెందిన సంతోషి రుద్రూర్ హై స్కూల్, అనిత గుండారం జెడ్పీహెచ్ఎస్ స్కూల్, రజని దేగం జడ్పిహెచ్ఎస్ స్కూల్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్సువల్ మసాజ్ పేరుతో మోసం

**- దోపిడీకి పాల్పడిన ముగ్గురు అరెస్ట్**
**- మరొకరి కోసం గాలింపు**



**కరీంనగర్ రూరల్ (మన వెలుగు)**
కరీంనగర్లో సెక్సువల్ మసాజ్ యాప్ ద్వారా యువకులను ట్రాప్ చేసి, బెదిరించి డబ్బులు దోచుకుంటున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి రూరల్ పోలీసులు పత్రికా ప్రకటన విడుదల చేశారు.వివరాల్లోకి వెళ్తే, నిజామాబాద్ జిల్లా తాళ్ళపల్లి గ్రామానికి చెందిన పిపావత్ నగేశ్ (21) కరీంనగర్లో డిగ్రీ చదువుతూ, రాంనగర్లోని SCహాస్టల్లో ఉంటున్నాడు. ఇటీవలే హైదరాబాద్లో స్పా మసాజ్ నేర్చుకున్న నగేశ్, కరీంనగర్ వచ్చి 'గ్రైండర్' అనే డేటింగ్ యాప్ను ఉపయోగించి హోమోసెక్సువల్ మసాజ్లు చేయడం మొదలుపెట్టాడు. ఎవరైనా ఫోన్ చేసి కోరితే, వారి వద్దకు వెళ్లి మసాజ్ చేసి డబ్బులు తీసుకునేవాడు.ఈ నెల 4న, గ్రైండర్ యాప్ ద్వారా ఒక వ్యక్తి నగేశ్ను సెక్సువల్ మసాజ్ కోసం పిలిచాడు. కరీంనగర్ నుండి పెద్దపల్లి వెళ్లే దారిలో ఉన్న ఎఫ్.ఎం. రేడియో స్టేషన్ వద్దకు రమ్మని చెప్పడంతో, నగేశ్ రాపిడోలో బైక్ బుక్ చేసుకొని అక్కడికి వెళ్ళాడు. అక్కడ ఒక వ్యక్తి పరిచయం చేసుకొని, ఇద్దరూ కలిసి రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్ళారు. మసాజ్ల గురించి మాట్లాడుతుండగా, అప్పటికే రెండు వైపుల నుండి వచ్చిన మరో ఇద్దరు వ్యక్తులు నగేశ్ను దూషిస్తూ, చేతులతో కొట్టారు. అతని వద్ద ఉన్న డబ్బులు ఇవ్వాలని, లేదంటే చంపేస్తామని బెదిరించారు. భయపడిన నగేశ్ తన ఫోన్పే ద్వారా వారి నంబర్కు 15,000 పంపించాడు. అలాగే, జేబులో ఉన్న ?2,000 మరియు చేతికి ఉన్న వాచ్ను కూడా ఇచ్చేశాడు. డబ్బులు తీసుకున్న అనంతరం నిందితులు అక్కడి నుండి పారిపోయారు.భయంతో రెండు రోజులు హాస్టల్లోనే ఉన్న నగేశ్, శనివారం (జులై 6) పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి, నగేశ్ పంపించిన ఫోన్పే నంబర్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పడి నిందితుల కోసం గాలించాయి.జులై 7 మధ్యాహ్నం, సాంకేతికతను ఉపయోగించి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయనగర్ కు చెందిన ఎస్.కె. షాబుద్దీన్ ఏ సాదాబ్ ఇంటి వద్దకు వెళ్ళిన పోలీసులు, ఈ నేరంలో పాల్గొన్న ముగ్గురు నిందితులు ముస్తాఫా ఏ ఇమ్రాన్, మహ్మద్ అమీర్, మరియు సాదాబ్లను పట్టుకున్నారు. విచారణలో వారు నేరం చేసినట్లు ఒప్పుకున్నారు. బషీర్ అనే మరో నిందితుడు పారిపోయాడని తెలిపారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి ?14,000 నగదు మరియు 3 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో రిమాండ్కు తరలించారు. పరారీలో ఉన్న బషీర్ను కూడా త్వరలోనే పట్టుకుంటామని రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు ఒక ముఖ్య విజ్ఞప్తి చేశారు. ఇకపై ఎవరైనా సెక్సువల్ అప్లికేషన్లు ఉపయోగించి ఇతరులను మోసపూరితంగా పిలిపిస్తే , వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా హిజ్రాలు, యువకులు, విద్యార్థులు ఇటువంటి యాప్లకు దూరంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అటువంటి అసాంఘిక కార్యకలాపాలు తమ దృష్టికి వస్తే, లేదా ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిఐ నిరంజన్ రెడ్డితో పాటు ఎస్ఐ లక్ష్మా రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 07**
ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలను జిల్లాలో పండుగ వాతావరణంలోనిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం జరిగిన జిల్లా సమాఖ్య సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.విజయోత్సవ సంబరాల కోసం చేపడుతున్న చర్యల గురించి డీఆర్డీఓ సాయగౌడ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.విజయోత్సవ సంబరాల సన్నద్ధత, కార్యాచరణ కోసం ఈ నెల 8న అన్ని మండలాలలో మండల సమాఖ్య సమావేశాలు, 9 వ తేదీన గ్రామ సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు విజయోత్సవ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొనేలా చూడాలన్నారు. అర్హత కలిగిన సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తూ, రాష్ట్రంలో మహిళా సాధికారత సాధించాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తుండడంతో పాటు మహిళా సంఘాలకు మహిళా శక్తి క్యాంటీన్ లు, ఆర్టీసీలో అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారాలు, ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తూ అభ్యున్నతి సాధించేలా తోడ్పాటును అందించాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకుంటే శరీరంలోని వేడిని తగ్గించి ఆరోగ్యాన్ని అందిస్తుందని ప్రసిద్ధి





**మెట్ పల్లి (మన వెలుగు) జులై 07 :**
జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా ) ఆధ్వర్యంలో 100 రోజుల స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగంగా మెప్మా ఆర్పీలు, మున్సిపల్ మహిళా సిబ్బంది గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు.విధులలో ఉన్న గోరింటాకు సేకరించుకుని వచ్చి, సాంప్రదాయబద్ధంగా రోలులో రోకటి సన్నగా నూరి ఒకరి చేతులను ఒకరు అందంగా గోరింటాకుతో అలంకరించుకున్నారు.రిసోర్స్ పర్సన్ల అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ ఆషాఢ మాసంలో ఆడవాళ్లు గోరింటాకు పెట్టుకోవడం ఒక సంప్రదాయంగా వస్తుంది, 100 రోజుల స్వచ్ఛత కార్యక్ర మాల్లో భాగంగా మెహంది వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.పట్టణ రిసోర్స్ పర్సన్ శారద మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగంగా జిల్లా అధికారుల సూచనల మేరకు మెట్టుపల్లి పట్టణంలోని మెప్మా విభాగంలో ఆడపడుచులతో గోరింటాకు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది, ఆషాఢ మాసంలో ఆడవాళ్లు గోరింటాకు పెట్టుకుంటే ఇంట్లో శుభాలు కలుగు తాయని నానుడి ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని ఏటా నిర్వహిస్తూ భవిష్యత్ తరాలకు ఈ వేడుకలను అందించాలని అన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జులై 07 :**
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# రైతుని రాజుని చేసేదే కాంగ్రెస్

**- ప్రాజెక్టు పనుల్లో జాపకం చేస్తే ఊరుకునేది లేదు**
**- ఫోన్లో అధికారులకు వార్నింగ్ ఇచ్చిన మంత్రి**



**పినపాక (మన వెలుగు) జులై 07 :**
సోమవారం అశ్వాపురం మండలంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటించారు సీతారామ ప్రాజెక్టు పేజ్ 1 మారెళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని జిల్లా అధికారుల ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. వచ్చే సీజన్ నాటికి ఈ నియోజకవర్గాల్లోని 25 వేల ఎకరాలకు నీరు అందించాలని అధికారులకు తెలియజేశారు. ఈలిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తయితే తుమ్మలచెరువు, అశ్వాపురం మండలంలోని 15 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభించి ఏడాది గడిచిన మారేళ్ల పాడు ఎత్తిపోతల పథకంలో పురోగతి లేదని దానికి అధికారులు కారణం చెప్పాలని ప్రశ్నించారు. గతంలో పనులపై టెండర్లు పిలిచారు. ప్రభుత్వ నుండి కానీ, టెక్నికల్ గా కానీ ఎటువంటి అడ్డంకులు లేవన్నారు. అన్ని అనుమతులు ఉండి కూడా ఎత్తిపోతల పథకం పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతుందని అధికారులపై మండిపడ్డారు. ప్రాజెక్టు ఫేస్ 1 మరేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు జాప్యంపై సీఎంవోను ఫోన్లో సంప్రదించి పనుల పురోగతిపై వివరించారు.నాలుగు నెలల్లో పనులు పూర్తి చేసేలా చూడాలని సీఎంవోకు తెలిపారు. తుమ్మల పర్యటనలో జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్ మరియు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా ఇరిగేషన్ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 126 ఫిర్యాదులు





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 07 :**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 126 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# నా దృష్టి అంతా కూలీ సక్సెస్‌పైనే

## దర్శకుడు లోకేశ్ కనగరాజ్ భావోద్వేగం


కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, యంగ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ సినిమాపై, అభిమానులో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్ ఓ మాస్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నారు. యాక్షన్, ఎమోషనల్ అంశాలతో కూడిన ఈ కథకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఇప్పటికే రిలీజ్ అయిన టైటిల్ రివీల్ వీడియోలో రజిని లుక్ సంచలనంగా మారింది. ఇక తాజాగా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు భావోద్వేగానికి లోనయ్యేలా ఉన్నాయి.రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేశ్ కనగరాజ్.. 'గత రెండేళ్లుగా నాకు 'కూలీ' తప్ప మరే విషయంపై ధ్యాస లేదు. నా కుటుంబం, స్నేహితులు, వ్యక్తిగత జీవితమంతా పక్కనపెట్టి.. నేను పూర్తిగా ఈ సినిమాకు అంకితమయ్యాను. నా 36, 37వ పుట్టినరోజులను కూడా జరుపుకోలేదు. ప్రజంట్ నాకు అలాంటి జ్ఞాపకాలు అవసరం అనిపించడం లేదు. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక కీలకమైన దశ. రజనీసార్ సినిమాను పూర్తి ఫోకస్‌తో చేయాలన్నది నా ఏకైక లక్ష్యం. ఎందుకంటే 'విక్రమ్' తర్వాత 'లియో' చిత్రాన్ని తక్కువ టైం లో పూర్తి చేయాలన్న ఆలోచనతో, కొన్ని ముఖ్యమైన అంశాలు పట్టించుకోలేదు. అందుకే ఈసారి మాత్రం ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్షన్‌తో చేయడమే లయంగా పనిచేశాను' అంటూ తెలిపారు. ఇక 'కూలీ' కోసం లోకేశ్ కనగరాజ్ చేసిన త్యాగం, అతని డెడికేషన్ చూసిన తర్వాత, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.

# కింగ్డమ్ రిలీజ్‌కు సిద్ధం



టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'కింగ్డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ ఇంటెన్స్ యాక్షన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, గ్లింప్సెస్ చూసిన ప్రతి ఒక్కరికీ ఆయనలో కొత్త యాంగిల్ కనిపిస్తోంది. ఈ పాత్ర కోసం విజయ్ భారీగా ట్రాన్స్‌ఫర్మ్ అయినట్టు- సమాచారం. అతని పెర్ఫార్మెన్స్ ఈసారి మరో లెవెల్‌లో ఉండనుందట. ఇక భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ఇటీవల వరుస వాయిదాలు తీసుకుంటూ వచ్చిన 'కింగ్డమ్', ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదాల కారణంగా నిరాశ చెందిన ఫ్యాన్స్ ఇప్పుడు ఊపిరి పీల్చు కుంటు-న్నారు. మొత్తనికి 'కింగ్డమ్' మూవీ, ఇప్పుడు దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. అభిమానులకూ, బాక్సాఫీస్‌కి ఇది మంచి ఉత్సాహం కలిగించే సినిమా కావొచ్చని ఇండస్ట్రీలో జోరుగా చర్చ సాగుతోంది.

# సినిమా బిజీలో వ్యక్తిగత జీవితం కోల్పోతున్నా



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ఆవేదన

పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అందాల నటి రష్మిక మందన్న. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. అయితే కెరీర్‌లో అగ్రస్థాయికి చేరుకున్నా, దాని వెనక తన వ్యక్తిగత జీవితంలోచేసిన త్యాగాలు, ఎడబాటు- గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది. రష్మిక ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నేను దాదాపు ఏడాదిన్నరగా మా ఇంటికి వెళ్లలేకపోయాను. నా చెల్లి ఇప్పుడు 13 ఏళ్లు. ఆమెతో గడిపే అమూల్యమైన క్షణాలను కోల్పోతున్నానని ఎప్పుడూ బాధగా అనిపిస్తుంది. నాకు ఆమెకి 16 ఏళ్ల తేడా. అయినా, మా మధ్య అనుబంధం చాలా బలంగా ఉంది. ఒక్కోసారి శని, ఆదివారాలు ఇంట్లో ఉండాలనిపిస్తుంది... సెలవు దొరక్క ఏడుపొస్తుందని బాధపడింది. కేవలం కుటుంబం మాత్రమే కాదు, స్నేహితుల నుండి కూడా దూరం అయ్యాను. ఒకప్పుడు చిన్న చిన్న ట్రిప్స్‌కు, పార్టీకి నన్ను పిలిచే స్నేహితులు ఇప్పుడు కాల్ చేయడం మానేశారు. ఎందుకంటే, ఆవిడ బిజీగా ఉంటు-ంది అనే భావన వాళ్లలో నెలకొందని నేను ఫీలవుతున్నాను. నిజానికి వాళ్లతో పాటు- గడిపే క్షణాలు జీవితానికి చాలా అవసరం. కానీ ఈ బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్లను మిస్ అవుతున్నాను. తన తల్లి చెప్పిన మాటలని కూడా రష్మిక గుర్తు చేసుకుంది. మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది . జీవితంలో రెండు దారులు ఉంటాయి. ఒకటి కెరీర్, మరొకటి వ్యక్తిగత జీవితం. రెండింటినీ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కానీ నేనైతే రెండు వైపులా సమంగా వెళ్తానని నమ్మే మనస్తత్వం ఉన్న వ్యక్తిని. కానీ నిజంగా ఇది ఎంత కష్టం అనేది ఇప్పుడు అనుభవిస్తున్నాను అని రష్మిక పేర్కొంది. ప్రస్తుతం రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు.బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'తామా', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' చిత్రాలు చేస్తుంది. అయితే రష్మిక కామెంట్స్‌పై నెటిజన్స్ తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. స్టార్స్ కూడా మనలానే మానవులే... వాళ్లకూ కుటుంబాలుంటాయి, బాధలుంటాయి' అంటూ పలువురు ఎమోషనల్ కామెంట్లు- పెడుతున్నారు.

# కాంతారా..

## ప్రీక్వెల్ పోస్టర్ రిలీజ్




కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు సర్‌ప్రైజ్ అందించింది 'కాంతార: ఏ లెజెండ్ – చాప్టర్ 1' సినిమా బృందం. చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రిషబ్ లుక్ అదిరిపోయేలా ఉంది. వరాహస్వామి గర్జిస్తే ఎలా ఉంటుందో... అలా తాజా పోస్టర్‌లో వీరోచితంగా రిషబ్ శెట్టి కనిపించారు. ఈ లుక్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రిషబ్ ముఖం పూర్తిగా కనిపించలేదు. కానీ తాజాగా రిలీజ్ చేసిన బర్త్‌డే పోస్టర్‌లో మాత్రం ఆయన పవర్‌ఫుల్ లుక్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించారు. ఇది అసలు సిసలైన ఫస్ట్ లుక్ అని అభిమానులు భావిస్తున్నారు. 'కాంతార' తొలి భాగం రిలీజైనప్పుడు ఈ సినిమాని పాన్ ఇండియాగా రిలీజ్ చేయాలనే ఆలోచన రిషబ్‌కి లేదు. కానీ కన్నడలో ఘన విజయం సాధించిన తర్వాత తెలుగు, తమిళ, హిందీ సహా ఇతర భాషల్లో విడుదలై సంచలనం రేపింది. అదే విజయంతో ప్రీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 గాంధీ జయంతి)న విడుదల కానుంది. సినిమాను కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇది కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద రిలీజ్ అని పేర్కొంటున్నారు. ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ సినిమాలను నిర్మించిన హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు.

# ప్రభాస్ పక్కన మరోసారి తమన్నా..

## కాకపోతే చిన్న ట్విస్ట్!




తమన్నా.. ఇప్పుడు వరుస ఐటెంసాంగ్‌లతో ఆడియన్స్‌లో జోష్ నింపుతున్నారు. జైలర్‌లో 'నువ్.. కావాలయ్యా' అంటూ రజనీకాంత్ సరసన స్టెప్‌లు వేశారు. తాజాగా 'ఆజ్‌కీ రాత్' అంటూ 'స్త్రీ 2'లో ఆడిపాడారు. ఇప్పుడు ప్రభాస్ సినిమాలో ఐటెం సాంగ్‌లో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ స్టార్ హీరో పక్కన తమన్నా ఇప్పటికే మూడుసార్లు హీరోయిన్‌గా చేసిన విషయం తెలిసిందే. 'బాహుబలి' రెండు భాగాలతో పాటు 'రెబల్'లోనూ ప్రభాస్ – తమన్నా జంట ఆకట్టుకుంది. ఇప్పుడు వీరిద్దరి ఐటెం సాంగ్ అనేసరికి అందరిలో ఆసక్తి నెలకొంది.ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రానున్న చిత్రం 'ది రాజాసాబ్' . హరర్ కామెడీ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇప్పుడీ చిత్రంలో తమన్నా ఐటెం సాంగ్‌లో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పాట చిత్రీకరణ తేదీల కోసం తమన్నాతో చర్చలు జరిపినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

### ఓవైపు సినిమాలు.. మరోవైపు ఐటెంసాంగ్స్

హీరోయిన్‌లు ఓ వైపు సినిమాల్లో ప్రధానపాత్రల్లో చేస్తూనే మరోవైపు ఐటెం సాంగ్‌లతో ఆకట్టుకుంటున్నారు. సమంత, శ్రీలీల "పుష్ప"లో ఐటెం సాంగ్‌లతో సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నోరా ఫతేహి, పూజా హెగ్డే, కాజల్ అగర్వాల్, శ్రుతి హాసన్‌లు ఇప్పటికే స్టార్ హీరోల సినిమాల్లో ఆడిపాడారు.

# చిరు సినిమాలో నటిస్తున్నా: వెంకటేశ్





స్టార్ హీరో వెంకటేశ్ తన రానున్న సినిమాల లైనప్ చెప్పి అభిమానుల్లో జోష్ నింపారు. అమెరికాలో వైభవంగా జరిగిన 'నాట్స్ 2025'లో సందడి చేసిన వెంకటేశ్ తన సినిమాల గురించి మాట్లాడారు. ప్రస్తుతం ఇవి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వెంకీ చిరంజీవి సినిమాలో కనిపించనున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ విషయాన్ని వెంకీ మామ కూడా ధ్రువీకరించారు. ఆ పాత్ర ఎలా ఉంటుందో కూడా చెప్పారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నా. అలాగే చిరంజీవి సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్నాను. అది చాలా ఫన్నీగా ఉంటు-ంది. ప్రేక్షకులకు నవ్వులు పంచుతుంది. అలాగే మీనాతో కలిసి 'దృశ్యం 3' సినిమా చేస్తున్నా. ఇటీవల అనిల్ రావిపూడితో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం'తో హిట్ కొట్టాం. మేమిద్దరం మళ్లీ రాబోతున్నాం. వీటన్నింటితో పాటు- మరో భారీ ప్రాజెక్ట్‌లో నా స్నేహితుడితో కలిసి నటిస్తున్నాను. తెలుగు ఇండస్ట్రీలో ఆయన ఓ పెద్ద స్టార్' అని వెంకటేశ్ తెలిపారు. తనపై ప్రేమాభిమానాలు చూపుతోన్న అభిమానులకు నాట్స్ వేదికగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ ఏడాది పెద్ద పండగకు 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్నారు వెంకటేశ్. వచ్చే సంక్రాంతికి అనిల్ రావిపూడి – చిరంజీవి కాంబోలో రానున్న సినిమా విడుదల కానున్న విషయం తెలిసిందే. వినోదంతో పాటు- బలమైన భావోద్వేగాలు నిండిన యాక్షన్ ఎంటర్-టైనర్‌గా ఈ చిత్రం రూపొందనుంది. ఇందులో వెంకటేశ్ కనిపించనున్నారు. ఇందులో చిరు సరసన నయనతార నటిస్తున్నారు. దీంట్లో శివశంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో చిరు సందడి చేయనున్నారు.